# శ్రీరామచంద్రా వైద్య పరిశోధన సంస్థలో
# కొత్త ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం

చెన్నై, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోరూరులోని శ్రీరామచంద్రా ఉన్నత విద్యా పరిశోధనా సంస్థలో మంగళవారం సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కొత్త ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఆన్‌లైన్ ద్వారా కేంద్ర బయోటెక్నాలజీ, సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్‌పర్సన్ డాక్టర్ రేణుస్వరూప్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఉన్నతమైన వైద్య చికిత్సలందించడానికి వీలవుతుందని బయోటెక్నాలజీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్‌వ మనీష్‌దివాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ డాక్టర్ పీవీ విజయరాఘవన్, రిసెర్చ్ డీన్ డాక్టర్ కల్యాణ బాలకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టిన డాక్టర్ ఎస్పీ త్యాగరాజన్ అవినాశిలింగం విద్యా విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌గా ఉన్నారని నిర్వాహకులు తెలిపారు.